BIBLE Nestam

Disciples of JESUS

rootu

Telugu English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

Table of Contents

adhyaayamu 1 3
adhyaayamu 2 9
adhyaayamu 3 15
adhyaayamu 4 20

BIBLE Nestam
Disciples of JESUS

rootu

adhyaayamu 1

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

రూతు 1:1 న్యాయాధిపతులు ఏలిన దినములయందు దేశములో కరవు కలుగగా యూదా బేత్లెహేమునుండి ఒక మనుష్యుడు తన భార్యను తన యిద్దరు కుమారులను వెంట బెట్టుకొని మోయాబు దేశమున కాపురముండుటకు వెళ్ళెను.

rootu 1:1 nyaayaadhipatulu aelina dinamulayaMdu daeSamulO karavu kalugagaa yoodaa baetlehaemunuMDi oka manushyuDu tana bhaaryanu tana yiddaru kumaarulanu veMTa beTTukoni mOyaabu daeSamuna kaapuramuMDuTaku veLLenu.

రూతు 1:2 ఆ మనుష్యుని పేరు ఎలీమెలెకు, అతని భార్య పేరు నయోమి; అతని యిద్దరు కుమారుల పేళ్లు మహ్లోను కిల్యోను; వారు యూదా బేత్లెహేము వారైన ఎఫ్రాతీయులు; వారు మోయాబు దేశమునకు వెళ్లి అక్కడ కాపురముండిరి.

rootu 1:2 aa manushyuni paeru eleemeleku, atani bhaarya paeru nayOmi; atani yiddaru kumaarula paeLlu mahlOnu kilyOnu; vaaru yoodaa baetlehaemu vaaraina ephraateeyulu; vaaru mOyaabu daeSamunaku veLli akkaDa kaapuramuMDiri.

రూతు 1:3 నయోమి పెనిమిటియైన ఎలీమెలెకు చనిపోయిన తరువాత ఆమెయు ఆమె యిద్దరు కుమాళ్లును నిలిచియుండిరి.

rootu 1:3 nayOmi penimiTiyaina eleemeleku chanipOyina taruvaata aameyu aame yiddaru kumaaLlunu nilichiyuMDiri.

రూతు 1:4 వారు మోయాబు స్త్రీలను పెండ్లి చేసికొనిరి. వారిలో ఒకదాని పేరు ఓర్పా రెండవదాని పేరు రూతు.

rootu 1:4 vaaru mOyaabu streelanu peMDli chaesikoniri. vaarilO okadaani paeru Orpaa reMDavadaani paeru rootu.

రూతు 1:5 వారు ఇంచుమించు పది సంవత్సరములు అక్కడ నివసించిన తరువాత మహ్లోను కిల్యోనను ఇద్దరును చనిపోయిరి; కాగా ఆ స్త్రీ తాను కనిన యిద్దరు కుమారులును తన పెనిమిటియు లేనిదాయెను.

rootu 1:5 vaaru iMchumiMchu padi saMvatsaramulu akkaDa nivasiMchina taruvaata mahlOnu kilyOnanu iddarunu chanipOyiri; kaagaa aa stree taanu kanina yiddaru kumaarulunu tana penimiTiyu laenidaayenu.

రూతు 1:6 వారికి ఆహారమిచ్చుటకు యెహోవా తన జనులను దర్శించెనని ఆమె మోయాబు దేశములో వినెను గనుక మోయాబు దేశము విడిచి వెళ్లుటకై ఆమెయు ఆమె కోడండ్రును ప్రయాణమైరి.

rootu 1:6 vaariki aahaaramichchuTaku yehOvaa tana janulanu darSiMchenani aame mOyaabu daeSamulO vinenu ganuka mOyaabu daeSamu viDichi veLluTakai aameyu aame kODaMDrunu prayaaNamairi.

రూతు 1:7 అప్పుడు ఆమెయున్న స్థలమునుండి ఆమెతో కూడ ఆమె యిద్దరు కోడండ్రును బయలుదేరి యూదా దేశమునకు తిరిగిపోవలెనని మార్గమున వెళ్లుచుండగా

rootu 1:7 appuDu aameyunna sthalamunuMDi aametO kooDa aame yiddaru kODaMDrunu bayaludaeri yoodaa daeSamunaku tirigipOvalenani maargamuna veLluchuMDagaa

రూతు 1:8 నయోమి తన యిద్దరు కోడండ్రను చూచి మీరు మీ తల్లుల యిండ్లకు తిరిగివెళ్లుడి; చనిపోయిన వారియెడలను నాయెడలను మీరు దయచూపినట్లు యెహోవా మీయెడల దయచూపును గాక;

rootu 1:8 nayOmi tana yiddaru kODaMDranu choochi meeru mee tallula yiMDlaku tirigiveLluDi; chanipOyina vaariyeDalanu naayeDalanu meeru dayachoopinaTlu yehOvaa meeyeDala dayachoopunu gaaka;

రూతు 1:9 మీలో ఒక్కొక్కతె పెండ్లి చేసికొని తన యింట నెమ్మది నొందునట్లు యెహోవా దయచేయును గాక అని వారితో చెప్పి వారిని ముద్దు పెట్టుకొనెను.

rootu 1:9 meelO okkokkate peMDli chaesikoni tana yiMTa nemmadi noMdunaTlu yehOvaa dayachaeyunu gaaka ani vaaritO cheppi vaarini muddu peTTukonenu.

రూతు 1:10 అంతట వారు ఎలుగెత్తి యేడ్చి నీ ప్రజలయొద్దకు నీతోకూడ వచ్చెదమని ఆమెతో చెప్పగా

rootu 1:10 aMtaTa vaaru elugetti yaeDchi nee prajalayoddaku neetOkooDa vachchedamani aametO cheppagaa

రూతు 1:11 నయోమి నా కుమార్తెలారా, మీరు మరలుడి; నాతోకూడ మీరు రానేల? మిమ్మును పెండ్లి చేసికొనుటకై యింక కుమారులు నా గర్భమున నుందురా?

rootu 1:11 nayOmi naa kumaartelaaraa, meeru maraluDi; naatOkooDa meeru raanaela? mimmunu peMDli chaesikonuTakai yiMka kumaarulu naa garbhamuna nuMduraa?

రూతు 1:12 నా కుమార్తెలారా, తిరిగి వెళ్లుడి, నేను పురుషునితో నుండలేని ముసలిదానను; నాకు నమ్మిక కలదని చెప్పి ఈ రాత్రి పురుషునితోనుండి కుమారులను కనినను

rootu 1:12 naa kumaartelaaraa, tirigi veLluDi, naenu purushunitO nuMDalaeni musalidaananu; naaku nammika kaladani cheppi ee raatri purushunitOnuMDi kumaarulanu kaninanu

రూతు 1:13 వారు పెద్ద వారగువరకు వారి కొరకు మీరు కనిపెట్టుకొందురా? మీరు వారికొరకు కనిపెట్టుకొని పురుషులు లేక యొంటరికత్తెలై యుందురా? నా కుమార్తెలారా, అది కూడదు; యెహోవా నాకు విరోధియాయెను; అది మిమ్మును నొప్పించినంత కంటె నన్ను మరి యెక్కువగా నొప్పించినదని వారితో చెప్పెను.

rootu 1:13 vaaru pedda vaaraguvaraku vaari koraku meeru kanipeTTukoMduraa? meeru vaarikoraku kanipeTTukoni purushulu laeka yoMTarikattelai yuMduraa? naa kumaartelaaraa, adi kooDadu; yehOvaa naaku virOdhiyaayenu; adi mimmunu noppiMchinaMta kaMTe nannu mari yekkuvagaa noppiMchinadani vaaritO cheppenu.

రూతు 1:14 వారు ఎలుగెత్తి యేడ్వగా ఓర్పా తన అత్తను ముద్దు పెట్టుకొనెను, రూతు ఆమెను హత్తుకొనెను. ఇట్లుండగా

rootu 1:14 vaaru elugetti yaeDvagaa Orpaa tana attanu muddu peTTukonenu, rootu aamenu hattukonenu. iTluMDagaa

రూతు 1:15 ఆమె ఇదిగో నీ తోడికోడలు తన జనులయొద్దకును తన దేవునియొద్దకును తిరిగిపోయినదే; నీవును నీ తోడికోడలి వెంబడి వెళ్లుమనెను.

rootu 1:15 aame idigO nee tODikODalu tana janulayoddakunu tana daevuniyoddakunu tirigipOyinadae; neevunu nee tODikODali veMbaDi veLlumanenu.

రూతు 1:16 అందుకు రూతు నా వెంబడి రావద్దనియు నన్ను విడిచి పెట్టుమనియు నన్ను బ్రతిమాలుకొనవద్దు. నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు;

rootu 1:16 aMduku rootu naa veMbaDi raavaddaniyu nannu viDichi peTTumaniyu nannu bratimaalukonavaddu. neevu veLlu chOTikae naenu vachchedanu, neevu nivasiMchu chOTanae naenu nivasiMchedanu, nee janamae naa janamu nee daevuDae naa daevuDu;

రూతు 1:17 నీవు మృతిబొందు చోటను నేను మృతిబొందెదను, అక్కడనే పాతిపెట్టబడెదను. మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించినయెడల యెహోవా నాకు ఎంత కీడైన చేయునుగాక అనెను.

rootu 1:17 neevu mRtiboMdu chOTanu naenu mRtiboMdedanu, akkaDanae paatipeTTabaDedanu. maraNamu tappa mari aedainanu ninnu nannu pratyaekiMchinayeDala yehOvaa naaku eMta keeDaina chaeyunugaaka anenu.

రూతు 1:18 తనతో కూడ వచ్చుటకు ఆమెకు మనస్సు కుదిరినదని నయోమి తెలిసికొనినప్పుడు అందును గురించి ఆమెతో మాటలాడుట మానెను గనుక వారిద్దరు బేత్లెహేమునకు వచ్చువరకు ప్రయాణము చేసిరి.

rootu 1:18 tanatO kooDa vachchuTaku aameku manassu kudirinadani nayOmi telisikoninappuDu aMdunu guriMchi aametO maaTalaaDuTa maanenu ganuka vaariddaru baetlehaemunaku vachchuvaraku prayaaNamu chaesiri.

రూతు 1:19 వారు బేత్లెహేమునకు వచ్చినప్పుడు ఆ ఊరి వారందరు వారియొద్దకు గుంపుకూడి వచ్చిఈమె నయోమి గదా అని అనుకొనుచుండగా

rootu 1:19 vaaru baetlehaemunaku vachchinappuDu aa oori vaaraMdaru vaariyoddaku guMpukooDi vachchieeme nayOmi gadaa ani anukonuchuMDagaa

రూతు 1:20 ఆమె సర్వశక్తుడు నాకు చాలా దుఃఖము కలుగజేసెను గనుక నన్ను నయోమి అనక మారా అనుడి.

rootu 1:20 aame sarvaSaktuDu naaku chaalaa du@hkhamu kalugajaesenu ganuka nannu nayOmi anaka maaraa anuDi.

రూతు 1:21 నేను సమృద్ధిగలదాననై వెళ్లితిని, యెహోవా నన్ను రిక్తురాలినిగా తిరిగి రాజేసెను. మీరు నన్ను నయోమి అని పిలువనేల? యెహోవా నామీద విరుద్ధముగ సాక్ష్యము పలికెను, సర్వశక్తుడు నన్ను బాధపరచెను అని వారితో చెప్పెను.

rootu 1:21 naenu samRdhdigaladaananai veLlitini, yehOvaa nannu rikturaalinigaa tirigi raajaesenu. meeru nannu nayOmi ani piluvanaela? yehOvaa naameeda viruddhamuga saakshyamu palikenu, sarvaSaktuDu nannu baadhaparachenu ani vaaritO cheppenu.

రూతు 1:22 అట్లు నయోమియు ఆమెతోకూడ మోయాబీయురాలైన రూతు అను ఆమె కోడలును మోయాబు దేశమునుండి తిరిగి వచ్చిరి. వారిద్దరు యవల కోత ఆరంభములో బేత్లెహేము చేరిరి.

rootu 1:22 aTlu nayOmiyu aametOkooDa mOyaabeeyuraalaina rootu anu aame kODalunu mOyaabu daeSamunuMDi tirigi vachchiri. vaariddaru yavala kOta aaraMbhamulO baetlehaemu chaeriri.

BIBLE Nestam
Disciples of JESUS

rootu

adhyaayamu 2

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

రూతు 2:1 నయోమి పెనిమిటికి బంధువుడొకడుండెను. అతడు చాల ఆస్తిపరుడు, అతడు ఎలీమెలెకు వంశపువాడై యుండెను, అతని పేరు బోయజు.

rootu 2:1 nayOmi penimiTiki baMdhuvuDokaDuMDenu. ataDu chaala aastiparuDu, ataDu eleemeleku vaMSapuvaaDai yuMDenu, atani paeru bOyaju.

రూతు 2:2 మోయాబీయురాలైన రూతు నీ సెలవైనయెడల నేను పొలములోనికి పోయి, యెవని కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగె నేరుకొందునని నయోమితో చెప్పగా ఆమెనా కూమారీ పొమ్మనెను.

rootu 2:2 mOyaabeeyuraalaina rootu nee selavainayeDala naenu polamulOniki pOyi, yevani kaTaakshamu poMdagalanO vaani venuka parige naerukoMdunani nayOmitO cheppagaa aamenaa koomaaree pommanenu.

రూతు 2:3 కాబట్టి ఆమె వెళ్లి పొలములోనికి వచ్చి చేను కోయువారి వెనుక పొలములో ఏరుకొనెను. ఆ పొలములో ఆమె పోయిన భాగము ఎలీమెలెకు వంశపువాడైన బోయజుది.

rootu 2:3 kaabaTTi aame veLli polamulOniki vachchi chaenu kOyuvaari venuka polamulO aerukonenu. aa polamulO aame pOyina bhaagamu eleemeleku vaMSapuvaaDaina bOyajudi.

రూతు 2:4 బోయజు బేత్లెహేమునుండి వచ్చి యెహోవా మీకు తోడై యుండును గాకని చేను కోయువారితో చెప్పగా వారు యెహోవా నిన్ను ఆశీర్వదించును గాకనిరి.

rootu 2:4 bOyaju baetlehaemunuMDi vachchi yehOvaa meeku tODai yuMDunu gaakani chaenu kOyuvaaritO cheppagaa vaaru yehOvaa ninnu aaSeervadiMchunu gaakaniri.

రూతు 2:5 అప్పుడు బోయజు కోయువారిమీద ఉంచబడిన తన పనివానిని చూచి ఈ చిన్నది ఎవరిదని అడుగగా

rootu 2:5 appuDu bOyaju kOyuvaarimeeda uMchabaDina tana panivaanini choochi ee chinnadi evaridani aDugagaa

రూతు 2:6 కోయువారిమీద నుంచబడిన ఆ పనివాడు ఈమె మోయాబు దేశమునుండి నయోమితో కూడ తిరిగి వచ్చిన మోయాబీయురాలైన యౌవనురాలు.

rootu 2:6 kOyuvaarimeeda nuMchabaDina aa panivaaDu eeme mOyaabu daeSamunuMDi nayOmitO kooDa tirigi vachchina mOyaabeeyuraalaina yauvanuraalu.

రూతు 2:7 ఆమె నేను కోయువారి వెనుకకు పనల మధ్యను ఏరుకొని కూర్చుకొనుటకు దయచేసి నాకు సెలవిమ్మని అడిగెను. ఆమె వచ్చి ఉదయము మొదలుకొని యిదివరకు ఏరుకొను చుండెను, కొంతసేపు మాత్రము ఆమె యింట కూర్చుండెనని వాడు చెప్పెను.

rootu 2:7 aame naenu kOyuvaari venukaku panala madhyanu aerukoni koorchukonuTaku dayachaesi naaku selavimmani aDigenu. aame vachchi udayamu modalukoni yidivaraku aerukonu chuMDenu, koMtasaepu maatramu aame yiMTa koorchuMDenani vaaDu cheppenu.

రూతు 2:8 అప్పుడు బోయజు రూతుతో నా కుమారీ, నా మాట వినుము; వేరొక పొలములో ఏరుకొనుటకు పోవద్దు, దీనిని విడిచి పోవద్దు, ఇచ్చట నా పనికత్తెలయొద్ద నిలకడగా ఉండుము.

rootu 2:8 appuDu bOyaju rootutO naa kumaaree, naa maaTa vinumu; vaeroka polamulO aerukonuTaku pOvaddu, deenini viDichi pOvaddu, ichchaTa naa panikattelayodda nilakaDagaa uMDumu.

రూతు 2:9 వారు కోయు చేను కనిపెట్టి వారిని వెంబడించుము, నిన్ను ముట్టకూడదని యౌవనస్థులకు ఆజ్ఞాపించియున్నాను, నీకు దాహమగునప్పుడు కుండలయొద్దకు పోయి పనివారు చేదిన నీళ్లు త్రాగుమని చెప్పెను.

rootu 2:9 vaaru kOyu chaenu kanipeTTi vaarini veMbaDiMchumu, ninnu muTTakooDadani yauvanasthulaku aaj~naapiMchiyunnaanu, neeku daahamagunappuDu kuMDalayoddaku pOyi panivaaru chaedina neeLlu traagumani cheppenu.

రూతు 2:10 అందుకు ఆమె సాగిలపడి తల వంచుకొని ఏమి తెలిసి పరదేశినైన నాయందు లక్ష్యముంచునట్లు నీకు కటాక్షము కలిగెనో అని చెప్పగా బోయజు నీ పెనిమిటి మరణమైన తరువాత నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియబడెను.

rootu 2:10 aMduku aame saagilapaDi tala vaMchukoni aemi telisi paradaeSinaina naayaMdu lakshyamuMchunaTlu neeku kaTaakshamu kaligenO ani cheppagaa bOyaju nee penimiTi maraNamaina taruvaata neevu nee attaku chaesinadaMtayu naaku teliyabaDenu.

రూతు 2:11 నీవు నీ తలిదండ్రులను నీ జన్మభూమిని విడిచి, యింతకుముందు నీవు ఎరుగని జనము నొద్దకు వచ్చితివి.

rootu 2:11 neevu nee talidaMDrulanu nee janmabhoomini viDichi, yiMtakumuMdu neevu erugani janamu noddaku vachchitivi.

రూతు 2:12 యెహోవా నీవు చేసినదానికి ప్రతిఫలమిచ్చును; ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కలక్రింద సురక్షితముగా నుండునట్లు నీవు వచ్చితివి; ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చునని ఆమె కుత్తరమిచ్చెను.

rootu 2:12 yehOvaa neevu chaesinadaaniki pratiphalamichchunu; iSraayaeleeyula daevuDaina yehOvaa rekkalakriMda surakshitamugaa nuMDunaTlu neevu vachchitivi; aayana neeku saMpoorNamaina bahumaanamichchunani aame kuttaramichchenu.

రూతు 2:13 అందుకు ఆమె నా యేలిన వాడా, నేను నీ పనికత్తెలలో ఒకదానను కాకపోయినను, నీవు నన్నాదరించి నీ దాసురాలినగు నాయందు ప్రేమగలిగి మాటలాడితివి గనుక నాయెడల నీకు కటాక్షము కలుగనిమ్మని చెప్పెను.

rootu 2:13 aMduku aame naa yaelina vaaDaa, naenu nee panikattelalO okadaananu kaakapOyinanu, neevu nannaadariMchi nee daasuraalinagu naayaMdu praemagaligi maaTalaaDitivi ganuka naayeDala neeku kaTaakshamu kaluganimmani cheppenu.

రూతు 2:14 బోయజు భోజనకాలమున నీ విక్కడికి వచ్చి భోజనముచేసి, చిరకలో నీ ముక్క ముంచి, తినుమని ఆమెతో చెప్పగా, చేను కోయువారియొద్ద ఆమె కూర్చుండెను. అతడు ఆమెకు పేలాలు అందియ్యగా ఆమె తిని తృప్తిపొంది కొన్ని మిగిల్చెను.

rootu 2:14 bOyaju bhOjanakaalamuna nee vikkaDiki vachchi bhOjanamuchaesi, chirakalO nee mukka muMchi, tinumani aametO cheppagaa, chaenu kOyuvaariyodda aame koorchuMDenu. ataDu aameku paelaalu aMdiyyagaa aame tini tRptipoMdi konni migilchenu.

రూతు 2:15 ఆమె యేరు కొనుటకు లేచినప్పుడు బోయజు ఆమె పనలమధ్యను ఏరుకొనవచ్చును, ఆమెను అవమానపరచకుడి

rootu 2:15 aame yaeru konuTaku laechinappuDu bOyaju aame panalamadhyanu aerukonavachchunu, aamenu avamaanaparachakuDi

రూతు 2:16 మరియు ఆమె కొరకు పిడికెళ్లు పడవేసి ఆమె యేరుకొనునట్లు విడిచిపెట్టుడి, ఆమెను గద్దింపవద్దని తన దాసుల కాజ్ఞాపించెను.

rootu 2:16 mariyu aame koraku piDikeLlu paDavaesi aame yaerukonunaTlu viDichipeTTuDi, aamenu gaddiMpavaddani tana daasula kaaj~naapiMchenu.

రూతు 2:17 కాబట్టి ఆమె అస్తమయము వరకు ఆ చేనిలో ఏరుకొనుచు, తాను ఏరుకొనిన దానిని దుల్లకొట్టగా అవి దాదాపు తూమెడు యవలాయెను.

rootu 2:17 kaabaTTi aame astamayamu varaku aa chaenilO aerukonuchu, taanu aerukonina daanini dullakoTTagaa avi daadaapu toomeDu yavalaayenu.

రూతు 2:18 ఆమె వాటిని ఎత్తికొని ఊరిలోనికి వచ్చినప్పుడు ఆమె అత్త ఆమె యేరుకొనిన వాటిని చూచెను. ఆమె తిని తృప్తిపొందిన తరువాత తాను మిగిల్చిన దానిని చూపించి ఆమెకిచ్చెను.

rootu 2:18 aame vaaTini ettikoni oorilOniki vachchinappuDu aame atta aame yaerukonina vaaTini choochenu. aame tini tRptipoMdina taruvaata taanu migilchina daanini choopiMchi aamekichchenu.

రూతు 2:19 అంతట ఆమె అత్త ఆమెతోనేడు నీవెక్కడ ఏరుకొంటివి? ఎక్కడ పనిచేసితివి? నీయందు లక్ష్యముంచిన వాడు దీవింపబడును గాక అనగా, ఆమె తాను ఎవనియొద్ద పనిచేసెనో అది తన అత్తకు తెలియచెప్పి ఎవని యద్ద నేడు పనిచేసితినో అతని పేరు బోయజు అనెను.

rootu 2:19 aMtaTa aame atta aametOnaeDu neevekkaDa aerukoMTivi? ekkaDa panichaesitivi? neeyaMdu lakshyamuMchina vaaDu deeviMpabaDunu gaaka anagaa, aame taanu evaniyodda panichaesenO adi tana attaku teliyacheppi evani yadda naeDu panichaesitinO atani paeru bOyaju anenu.

రూతు 2:20 నయోమి బ్రదికియున్న వారికిని చచ్చినవారికిని ఉపకారము చేయుట మానని యితడు యెహోవాచేత ఆశీర్వదింపబడును గాక అని తన కోడలితో అనెను. మరియు నయోమి ఆ మనుష్యుడు మనకు సమీప బంధువుడు, అతడు మనలను విడిపింపగల వారిలో ఒకడని చెప్పగా

rootu 2:20 nayOmi bradikiyunna vaarikini chachchinavaarikini upakaaramu chaeyuTa maanani yitaDu yehOvaachaeta aaSeervadiMpabaDunu gaaka ani tana kODalitO anenu. mariyu nayOmi aa manushyuDu manaku sameepa baMdhuvuDu, ataDu manalanu viDipiMpagala vaarilO okaDani cheppagaa

రూతు 2:21 మోయాబీయురాలైన రూతు అంతేకాదు, అతడు నన్ను చూచి, తనకు కలిగిన పంటకోత అంతయు ముగించువరకు తన పని వారియొద్ద నిలకడగా ఉండుమని నాతో చెప్పెననెను.

rootu 2:21 mOyaabeeyuraalaina rootu aMtaekaadu, ataDu nannu choochi, tanaku kaligina paMTakOta aMtayu mugiMchuvaraku tana pani vaariyodda nilakaDagaa uMDumani naatO cheppenanenu.

రూతు 2:22 అప్పుడు నయోమి తన కోడలైన రూతుతో నా కుమారీ, అతని పనికత్తెలతో కూడనే బయలుదేరుచు వేరొక చేనిలోనివారికి నీవు కనబడకపోవుట మంచిదనెను.

rootu 2:22 appuDu nayOmi tana kODalaina rootutO naa kumaaree, atani panikattelatO kooDanae bayaludaeruchu vaeroka chaenilOnivaariki neevu kanabaDakapOvuTa maMchidanenu.

రూతు 2:23 కాబట్టి యవల కోతయు గోధుమల కోతయు ముగియువరకు ఆమె యేరుకొనుచు బోయజు పనికత్తెలయొద్ద నిలకడగానుండి తన అత్త యింట నివసించెను.

rootu 2:23 kaabaTTi yavala kOtayu gOdhumala kOtayu mugiyuvaraku aame yaerukonuchu bOyaju panikattelayodda nilakaDagaanuMDi tana atta yiMTa nivasiMchenu.

BIBLE Nestam

Disciples of JESUS

rootu

adhyaayamu 3

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

రూతు 3:1 ఆమె అత్తయైన నయోమి నా కుమారీ, నీకు మేలు కలుగునట్లు నేను నీ కొరకు విశ్రాంతి విచారింపవలసిన దానను గదా.

rootu 3:1 aame attayaina nayOmi naa kumaaree, neeku maelu kalugunaTlu naenu nee koraku viSraaMti vichaariMpavalasina daananu gadaa.

రూతు 3:2 ఎవని పనికత్తెలయొద్ద నీవు ఉంటివో ఆ బోయజు మనకు బంధువుడు. ఇదిగో యీ రాత్రి అతడు కళ్లమున యవలు తూర్పారబట్టింప బోవుచున్నాడు.

rootu 3:2 evani panikattelayodda neevu uMTivO aa bOyaju manaku baMdhuvuDu. idigO yee raatri ataDu kaLlamuna yavalu toorpaarabaTTiMpa bOvuchunnaaDu.

రూతు 3:3 నీవు స్నానముచేసి తైలము రాచుకొని నీ బట్టలు కట్టుకొని ఆ కళ్లమునకు వెళ్లుము; అతడు అన్నపానములు పుచ్చుకొనుట చాలించువరకు నీవు అతనికి మరుగైయుండుము.

rootu 3:3 neevu snaanamuchaesi tailamu raachukoni nee baTTalu kaTTukoni aa kaLlamunaku veLlumu; ataDu annapaanamulu puchchukonuTa chaaliMchuvaraku neevu ataniki marugaiyuMDumu.

రూతు 3:4 అతడు పండుకొనిన తరువాత అతడు పండుకొనిన స్థలమును గుర్తెరిగి లోపలికిపోయి అతని కాళ్లమీద నున్న బట్ట తీసి పండుకొనవలెను; నీవు చేయవలసిన దానిని అతడు నీకు తెలియజేయునని ఆమెతో అనగా

rootu 3:4 ataDu paMDukonina taruvaata ataDu paMDukonina sthalamunu gurterigi lOpalikipOyi atani kaaLlameeda nunna baTTa teesi paMDukonavalenu; neevu chaeyavalasina daanini ataDu neeku teliyajaeyunani aametO anagaa

రూతు 3:5 ఆమె నీవు సెలవిచ్చినదంతయు చేసెదనని చెప్పి

rootu 3:5 aame neevu selavichchinadaMtayu chaesedanani cheppi

రూతు 3:6 ఆ కళ్లము నొద్దకు పోయి తన అత్త ఆజ్ఞాపించినదంతయు చేసెను.

rootu 3:6 aa kaLlamu noddaku pOyi tana atta aaj~naapiMchinadaMtayu chaesenu.

రూతు 3:7 బోయజు మనస్సున సంతోషించునట్లు అన్నపానములు పుచ్చుకొని లోపలికి పోయి ధాన్యపు కుప్పయొద్ద పండుకొనినప్పుడు ఆమె మెల్లగా పోయి అతని కాళ్లమీదనున్న బట్ట తీసి పండుకొనెను.

rootu 3:7 bOyaju manassuna saMtOshiMchunaTlu annapaanamulu puchchukoni lOpaliki pOyi dhaanyapu kuppayodda paMDukoninappuDu aame mellagaa pOyi atani kaaLlameedanunna baTTa teesi paMDukonenu.

రూతు 3:8 మధ్యరాత్రియందు అతడు ఉలికిపడి తిరిగి చూచినప్పుడు, ఒక స్త్రీ అతని కాళ్లయొద్ద పండుకొనియుండెను.

rootu 3:8 madhyaraatriyaMdu ataDu ulikipaDi tirigi choochinappuDu, oka stree atani kaaLlayodda paMDukoniyuMDenu.

రూతు 3:9 అతడునీ వెవరవని అడుగగా ఆమె నేను రూతు అను నీ దాసురాలిని; నీవు నాకు సమీప బంధువుడవు గనుక నీ దాసురాలి మీద నీ కొంగు కప్పుమనగా

rootu 3:9 ataDunee vevaravani aDugagaa aame naenu rootu anu nee daasuraalini; neevu naaku sameepa baMdhuvuDavu ganuka nee daasuraali meeda nee koMgu kappumanagaa

రూతు 3:10 అతడు నా కుమారీ, యెహోవాచేత నీవు దీవెన నొందినదానవు; కొద్దివారినే గాని గొప్పవారినే గాని యౌవనస్థులను నీవు వెంబడింపక యుండుటవలన నీ మునుపటి సత్ప్రవర్తన కంటె వెనుకటి సత్ప్రవర్తన మరి ఎక్కువైనది.

rootu 3:10 ataDu naa kumaaree, yehOvaachaeta neevu deevena noMdinadaanavu; koddivaarinae gaani goppavaarinae gaani yauvanasthulanu neevu veMbaDiMpaka yuMDuTavalana nee munupaTi sat^pravartana kaMTe venukaTi sat^pravartana mari ekkuvainadi.

రూతు 3:11 కాబట్టి నా కుమారీ, భయపడకుము; నీవు చెప్పినదంతయు నీకు చేసెదను. నీవు యోగ్యురాలవని నా జనులందరు ఎరుగుదురు.

rootu 3:11 kaabaTTi naa kumaaree, bhayapaDakumu; neevu cheppinadaMtayu neeku chaesedanu. neevu yOgyuraalavani naa janulaMdaru eruguduru.

రూతు 3:12 నేను నిన్ను విడిపింపగల వాడనను మాట వాస్తవమే; అయితే నీకు నాకంటె సమీపమైన బంధువుడొకడున్నాడు.

rootu 3:12 naenu ninnu viDipiMpagala vaaDananu maaTa vaastavamae; ayitae neeku naakaMTe sameepamaina baMdhuvuDokaDunnaaDu.

రూతు 3:13 ఈ రాత్రి యుండుము; ఉదయమున అతడు నీకు బంధువుని ధర్మము జరిపినయెడల సరి, అతడు విడిపింపవచ్చును. నీకు బంధువుని ధర్మము జరుపుటకు అతనికి ఇష్టము లేక

పోయినయెడల, యెహోవా జీవము తోడు నేనే నీకు బంధువుని ధర్మము జరిపెదను; ఉదయమువరకు పండుకొనుమని చెప్పెను.

rootu 3:13 ee raatri yuMDumu; udayamuna ataDu neeku baMdhuvuni dharmamu jaripinayeDala sari, ataDu viDipiMpavachchunu. neeku baMdhuvuni dharmamu jarupuTaku ataniki ishTamu laeka pOyinayeDala, yehOvaa jeevamu tODu naenae neeku baMdhuvuni dharmamu jaripedanu; udayamuvaraku paMDukonumani cheppenu.

రూతు 3:14 కాబట్టి ఆమె ఉదయము వరకు అతని కాళ్లయొద్ద పండుకొని, ఒకనినొకడు గుర్తించుపాటి వెలుగు రాకముందే లేచెను. అప్పుడు అతడు ఆ స్త్రీ కళ్లమునకు వచ్చిన సంగతి తెలియజేయకుడని చెప్పెను.

rootu 3:14 kaabaTTi aame udayamu varaku atani kaaLlayodda paMDukoni, okaninokaDu gurtiMchupaaTi velugu raakamuMdae laechenu. appuDu ataDu aa stree kaLlamunaku vachchina saMgati teliyajaeyakuDani cheppenu.

రూతు 3:15 మరియు అతడు నీవు వేసికొనిన దుప్పటి తెచ్చి పట్టుకొనుమని చెప్పగా ఆమె దాని పట్టెను. అతడు ఆరుకొలల యవలను కొలచి ఆమె భుజముమీద నుంచగా ఆమె పురములోనికి వెళ్లెను.

rootu 3:15 mariyu ataDu neevu vaesikonina duppaTi techchi paTTukonumani cheppagaa aame daani paTTenu. ataDu aarukolala yavalanu kolachi aame bhujamumeeda nuMchagaa aame puramulOniki veLlenu.

రూతు 3:16 ఆమె తన అత్త యింటికి వచ్చినప్పుడు అత్త నా కుమారీ, నీ పని యెట్లు జరిగెనని యడుగగా, ఆమె ఆ మనుష్యుడు తనకు చేసినదంతయు తెలియజేసి

rootu 3:16 aame tana atta yiMTiki vachchinappuDu atta naa kumaaree, nee pani yeTlu jarigenani yaDugagaa, aame aa manushyuDu tanaku chaesinadaMtayu teliyajaesi

రూతు 3:17 నీవు వట్టిచేతులతో నీ అత్త యింటికి పోవద్దని చెప్పి అతడు ఈ ఆరు కొలల యవలను నాకిచ్చెననెను.

rootu 3:17 neevu vaTTichaetulatO nee atta yiMTiki pOvaddani cheppi ataDu ee aaru kolala yavalanu naakichchenanenu.

రూతు 3:18 అప్పుడు ఆమె నా కుమారీ, యీ సంగతి నేటిదినమున నెరవేర్చితేనే కాని ఆ మనుష్యుడు ఊరకుండడు గనుక యిది ఏలాగు జరుగునో నీకు తెలియువరకు ఊరకుండుమనెను.

rootu 3:18 appuDu aame naa kumaaree, yee saMgati naeTidinamuna neravaerchitaenae kaani aa manushyuDu oorakuMDaDu ganuka yidi aelaagu jarugunO neeku teliyuvaraku oorakuMDumanenu.

BIBLE Nestam
Disciples of JESUS

rootu

adhyaayamu 4

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

రూతు 4:1 బోయజు పురద్వారము నొద్దకు పోయి అక్కడ కూర్చుండగా, బోయజు చెప్పిన బంధువుడు ఆ త్రోవను పోవుచుండెను గనుక బోయజు ఓయి, యీతట్టు తిరిగి ఇక్కడ కూర్చుండుమని అతని పిలువగా అతడు వచ్చి కూర్చుండెను.

rootu 4:1 bOyaju puradvaaramu noddaku pOyi akkaDa koorchuMDagaa, bOyaju cheppina baMdhuvuDu aa trOvanu pOvuchuMDenu ganuka bOyaju Oyi, yeetaTTu tirigi ikkaDa koorchuMDumani atani piluvagaa ataDu vachchi koorchuMDenu.

రూతు 4:2 బోయజు ఆ ఊరి పెద్దలలో పదిమందిని పిలిపించుకొని, ఇక్కడ కూర్చుండుడని చెప్పగా వారును కూర్చుండిరి.

rootu 4:2 bOyaju aa oori peddalalO padimaMdini pilipiMchukoni, ikkaDa koorchuMDuDani cheppagaa vaarunu koorchuMDiri.

రూతు 4:3 అతడు మోయాబు దేశమునుండి తిరిగి వచ్చిన నయోమి మన సహోదరుడైన ఎలీమెలెకునకు కలిగిన భూభాగమును అమ్మివేయుచున్నది గనుక నీవు చెవులార వినునట్లు నేనొక సంగతి తెలియజేయవలెనని యున్నాను.

rootu 4:3 ataDu mOyaabu daeSamunuMDi tirigi vachchina nayOmi mana sahOdaruDaina eleemelekunaku kaligina bhoobhaagamunu ammivaeyuchunnadi ganuka neevu chevulaara vinunaTlu naenoka saMgati teliyajaeyavalenani yunnaanu.

రూతు 4:4 ఈ పుర నివాసుల యెదుటను నా జనుల పెద్దల యెదుటను ఆ భూమిని సంపాదించుకొనుము; ఏమనగా దాని విడిపించుటకు నీవు ఒప్పుకొనినయెడల విడిపింపుము, దాని విడిపింపనొల్లనియెడల అది స్పష్టముగా నాతో చెప్పుము. నీవు గాక దాని విడిపింపవలసిన బంధువుడెవడును లేడు; నీ తరువాతి వాడను నేనే అని బంధువునితో చెప్పెను. అందుకతడు నేను విడిపించెదననెను.

rootu 4:4 ee pura nivaasula yeduTanu naa janula peddala yeduTanu aa bhoomini saMpaadiMchukonumu; aemanagaa daani viDipiMchuTaku neevu oppukoninayeDala viDipiMpumu, daani viDipiMpanollaniyeDala adi spashTamugaa naatO cheppumu. neevu gaaka daani viDipiMpavalasina baMdhuvuDevaDunu laeDu; nee taruvaati vaaDanu naenae ani baMdhuvunitO cheppenu. aMdukataDu naenu viDipiMchedananenu.

రూతు 4:5 బోయజు నీవు నయోమిచేతినుండి ఆ పొలమును సంపాదించు దినమున చనిపోయినవాని పేరట అతని స్వాస్థ్యమును స్థిరపరచునట్లు చనిపోయినవాని భార్యయైన రూతు అను మోయాబీయురాలియొద్దనుండియు దాని సంపాదింపవలెనని చెప్పగా

rootu 4:5 bOyaju neevu nayOmichaetinuMDi aa polamunu saMpaadiMchu dinamuna chanipOyinavaani paeraTa atani svaasthyamunu sthiraparachunaTlu chanipOyinavaani bhaaryayaina rootu anu mOyaabeeyuraaliyoddanuMDiyu daani saMpaadiMpavalenani cheppagaa

రూతు 4:6 ఆ బంధువుడు నేను దానిని విడిపించుకొనలేను, నా స్వాస్థ్యమును పోగొట్టుకొందునేమో, నేను దాని విడిపింపలేను గనుక నీవే నాకు ప్రతిగా బంధువుని ధర్మము జరిగించుమని చెప్పెను.

rootu 4:6 aa baMdhuvuDu naenu daanini viDipiMchukonalaenu, naa svaasthyamunu pOgoTTukoMdunaemO, naenu daani viDipiMpalaenu ganuka neevae naaku pratigaa baMdhuvuni dharmamu jarigiMchumani cheppenu.

రూతు 4:7 ఇశ్రాయేలీయులలో బంధు ధర్మమునుగూర్చిగాని, క్రయవిక్రయములనుగూర్చిగాని, ప్రతి సంగతిని స్థిరపరచుటకు పూర్వమున జరిగిన మర్యాద ఏదనగా, ఒకడు తన చెప్పు తీసి తన పొరుగువాని కిచ్చుటయే. ఈ పని ఇశ్రాయేలీయులలో ప్రమాణముగా ఎంచబడెను.

rootu 4:7 iSraayaeleeyulalO baMdhu dharmamunugoorchigaani, krayavikrayamulanugoorchigaani, prati saMgatini sthiraparachuTaku poorvamuna jarigina maryaada aedanagaa, okaDu tana cheppu teesi tana poruguvaani kichchuTayae. ee pani iSraayaeleeyulalO pramaaNamugaa eMchabaDenu.

రూతు 4:8 ఆ బంధువుడు నీవు దానిని సంపాదించుకొనుమని బోయజుతో చెప్పి తన చెప్పు తీయగా

rootu 4:8 aa baMdhuvuDu neevu daanini saMpaadiMchukonumani bOyajutO cheppi tana cheppu teeyagaa

రూతు 4:9 బోయజు ఎలీమెలెకునకు కలిగినది యావత్తును కిల్యోనుకును మహ్లోనుకును కలిగినది యావత్తును నయోమిచేతినుండి సంపాదించితినని నేనన్నందుకు మీరు ఈ దినమున సాక్షులై యున్నారు.

rootu 4:9 bOyaju eleemelekunaku kaliginadi yaavattunu kilyOnukunu mahlOnukunu kaliginadi yaavattunu nayOmichaetinuMDi saMpaadiMchitinani naenannaMduku meeru ee dinamuna saakshulai yunnaaru.

రూతు 4:10 మరియు చనిపోయినవాని పేరట అతని స్వాస్థ్యమును స్థిరపరచునట్లును, చనిపోయినవాని పేరు అతని సహోదరులలోనుండియు, అతని స్థలము యొక్క ద్వారమునుండియు కొట్టివేయబడక యుండునట్లును, నేను మహ్లోను భార్యయైన రూతను మోయాబీయురాలిని సంపాదించుకొని పెండ్లి చేసికొనుచున్నాను. దీనికి మీరు ఈ దినమున సాక్షులైయున్నారని పెద్దలతోను ప్రజలందరితోను చెప్పెను.

rootu 4:10 mariyu chanipOyinavaani paeraTa atani svaasthyamunu sthiraparachunaTlunu, chanipOyinavaani paeru atani sahOdarulalOnuMDiyu, atani sthalamu yokka dvaaramunuMDiyu koTTivaeyabaDaka yuMDunaTlunu, naenu mahlOnu bhaaryayaina rootanu mOyaabeeyuraalini saMpaadiMchukoni peMDli chaesikonuchunnaanu. deeniki meeru ee dinamuna saakshulaiyunnaarani peddalatOnu prajalaMdaritOnu cheppenu.

రూతు 4:11 అందుకు పురద్వారముననుండిన ప్రజలందరును పెద్దలును మేము సాక్షులము, యెహోవా నీ యింటికి వచ్చిన ఆ స్త్రీని ఇశ్రాయేలీయుల వంశమును వర్ధిల్లజేసిన రాహేలును పోలిన దానిగాను లేయాను పోలిన దానిగాను చేయును గాక;

rootu 4:11 aMduku puradvaaramunanuMDina prajalaMdarunu peddalunu maemu saakshulamu, yehOvaa nee yiMTiki vachchina aa streeni iSraayaeleeyula vaMSamunu vardhillajaesina raahaelunu pOlina daanigaanu laeyaanu pOlina daanigaanu chaeyunu gaaka;

రూతు 4:12 ఎఫ్రాతాలో నీవు క్షేమాభివృద్ధి కలిగినవాడవై బేత్లెహేములో నీవు ఖ్యాతి నొందుదువు గాక; యెహోవా యీ యౌవనురాలివలన నీకు దయచేయు సంతానమును నీ కుటుంబమును తామారు యూదాకు కనిన పెరెసు కుటుంబమువలె నుండును గాక అనిరి.

rootu 4:12 ephraataalO neevu kshaemaabhivRddhi kaliginavaaDavai baetlehaemulO neevu khyaati noMduduvu gaaka; yehOvaa yee yauvanuraalivalana neeku dayachaeyu saMtaanamunu nee kuTuMbamunu taamaaru yoodaaku kanina peresu kuTuMbamuvale nuMDunu gaaka aniri.

రూతు 4:13 కాబట్టి బోయజు రూతును పెండ్లి చేసికొని ఆమెయొద్దకు పోయినప్పుడు యెహోవా ఆమె గర్భవతి యగునట్లు అనుగ్రహించెను గనుక ఆమె కుమారుని కనెను.

rootu 4:13 kaabaTTi bOyaju rootunu peMDli chaesikoni aameyoddaku pOyinappuDu yehOvaa aame garbhavati yagunaTlu anugrahiMchenu ganuka aame kumaaruni kanenu.

రూతు 4:14 అప్పుడు స్త్రీలుఈ దినమున నీకు బంధువుడు లేకుండ చేయని యెహోవా స్తుతినొందు గాక; ఆయన నామము ఇశ్రాయేలీయులలో ప్రకటింపబడును గాక.

rootu 4:14 appuDu streeluee dinamuna neeku baMdhuvuDu laekuMDa chaeyani yehOvaa stutinoMdu gaaka; aayana naamamu iSraayaeleeyulalO prakaTiMpabaDunu gaaka.

రూతు 4:15 నిన్ను ప్రేమించి యేడుగురు కుమారులకంటె నీకెక్కువగా నున్న నీ కోడలు ఇతని కనెను; ఇతడు నీ ప్రాణము నోదార్చి ముసలితనమున నీకు పోషకుడగునని నయోమితో చెప్పిరి.

rootu 4:15 ninnu praemiMchi yaeDuguru kumaarulakaMTe neekekkuvagaa nunna nee kODalu itani kanenu; itaDu nee praaNamu nOdaarchi musalitanamuna neeku pOshakuDagunani nayOmitO cheppiri.

రూతు 4:16 అప్పుడు నయోమి ఆ బిడ్డను తీసికొని కౌగిటనుంచుకొని వానికి దాదిగా నుండెను.

rootu 4:16 appuDu nayOmi aa biDDanu teesikoni kaugiTanuMchukoni vaaniki daadigaa nuMDenu.

రూతు 4:17 ఆమె పొరుగు స్త్రీలు నయోమి కొరకు కుమారుడు పుట్టెనని చెప్పి అతనికి ఓబేదను పేరు పెట్టిరి. అతడు దావీదునకు తండ్రియైన యెష్షయియొక్క తండ్రి.

rootu 4:17 aame porugu streelu nayOmi koraku kumaaruDu puTTenani cheppi ataniki Obaedanu paeru peTTiri. ataDu daaveedunaku taMDriyaina yeshshayiyokka taMDri.

రూతు 4:18 పెరెసు వంశావళి యేదనగా పెరెసు హెస్రోనును కనెను,

rootu 4:18 peresu vaMSaavaLi yaedanagaa peresu hesrOnunu kanenu,

రూతు 4:19 హెస్రోను రామును కనెను, రాము అమ్మీనాదాబును కనెను, అమ్మీనాదాబు నయస్సోనును కనెను,

rootu 4:19 hesrOnu raamunu kanenu, raamu amminaadaabunu kanenu, amminaadaabu nayassOnunu kanenu,

రూతు 4:20 నయస్సోను శల్మానును కనెను, శల్మాను బోయజును కనెను,

rootu 4:20 nayassOnu Salmaanunu kanenu, Salmaanu bOyajunu kanenu,

రూతు 4:21 బోయజు ఓబేదును కనెను, ఓబేదు యెష్షయిని కనెను, యెష్షయి దావీదును కనెను.

rootu 4:21 bOyaju Obaedunu kanenu, Obaedu yeshshayini kanenu, yeshshayi daaveedunu kanenu.

రూతు 4:22 యెష్షయి దావీదును కనెను.

rootu 4:22 yeshshayi daaveedunu kanenu.